
జవహర్‌నగర్ ప్రధాన రోడ్డుపై నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ శ్రేణులు

మేడ్చల్ అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నా నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఘట్‌కేసర్ రైతు సొసైటీ ఎదుట ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నేతలు

శామీర్‌పేట తహసీల్దార్ యాదగిరిరెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోహన్‌రెడ్డి తదితరులు

కాంగ్రెస్‌పై కర్షకుల కన్నెర్ర

- రుణమాఫీలో కొర్రీలపై ఆగ్రహ జ్వాలలు
- ఎక్కడిక్కడ బీఆర్ఎస్,రైతులు నిరసనలు
- సీఎం రేవంత్ రాజీనామా చేయాలి
- అందరికీ మాఫీ చేయాలని డిమాండ్
- మాఫీ జరిగే వరకూ పోరు ఆగదని హెచ్చరిక

మేడ్చల్‌లో 1400కు 500 మందికే మాఫీ

మేడ్చల్, ఆగస్టు 22 : 'ఏదీ రుణమాఫీ...మేడ్చల్‌లో 1400 మందికి 500 మందికే రుణమాఫీ జరిగింది. ఇంకా 900 మంది ఏం పాపం చేశారు. ఎన్నికలకు ముందు రూ.2 లక్షలు రుణం తెచ్చుకోండి మాఫీ చేస్తామని రేవంత్ రెడ్డి ప్రగల్భాలు పలికారు. ఇదేనా మీ రుణ మాఫీ' అంటూ బీఆర్ఎస్ నేతలు మండి పడ్డారు. బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు మేడ్చల్‌లో గురువారం పార్టీ శ్రేణులు ప్రతి ఒక్కరికి రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన నిర్వహించాయి. అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నా చేసి, అనంతరం అంబేద్కర్ చౌరస్తా నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు నిరసన ప్రదర్శన నిర్వహించాయి. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, బీఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ రుణమాఫీ పూర్తి స్థాయిలో ఎక్కడ జరగలేదని, తూతూ మంత్రంగా అమలు చేశారని ఆరోపించారు. మేడ్చల్ మండలంలో 1400 మంది రైతులకు చేయాల్సిన రూ.10 కోట్లే మాఫీ జరగకపోతే, జిల్లా మొత్తం, రాష్ట్రం మొత్తం మీద ఎంత మాఫీ జరిగి ఉంటుందో అర్థం చేసుకోవచ్చన్నారు. గత ప్రభుత్వంలో కేసీఆర్ రైతును కంటి రెప్పలా కాపాడుకున్నారన్నారు. ఇప్పటికీచాలా మందికి రుణమాఫీ జరుగలేదన్నారు. నేను రూ.36వేలు రుణం తీసుకుంటే మాఫీ చేయలేదని తెలిపారు. బీఆర్ఎస్ నేత, మాజీ సర్పంచ్ రాజ మల్లారెడ్డి మాట్లాడుతూ మండలంలో 1400 మంది రైతులు ఉంటే కేవలం 500 మందికి మాత్రమే రుణమాఫీ అమలు చేయడం దారుణమన్నారు. ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణమాఫీ జరిగే వరకు ఆందోళన కొనసాగిస్తామని ఆయన హెచ్చరించారు. అనంతరం తహసీల్దారు కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సుదర్శన్, బీఆర్ఎస్ నేతలు మద్దుల శ్రీనివాస్ రెడ్డి, డబిల్ పూర్, మేడ్చల్ పీఏసీఎ చైర్మన్ సురేశ్ రెడ్డి, రణదీప్‌రెడ్డి, మాజీ ఎంపీపీ వెంకటేశం, కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.


మేడ్చల్ తహసీల్దారు కార్యాలయంలో అధికారికి వినతి పత్రం సమర్పిస్తున్న బీఆర్ఎస్ నేతలు

రుణమాఫీ జరిగే వరకు ఉద్యమం ఆగదు

శామీర్‌పేట: రైతులందరికీ రుణమాఫీ జరిగే వరకు ఉద్యమం ఆపేది లేదని బీఆర్ఎస్ నేతలు అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు శామీర్‌పేటలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుబంధు ఎగ్గొట్టి కొర్రీలతో రైతును నిండా ముంచిన సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి జహంగీర్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి జహంగీర్, తూంకుంట మున్సిపాలిటీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, మల్లేశ్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి అనిల్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ఎల్లూభాయిబాబుబ, మండల యూత్ అధ్యక్షుడు బి.నర్సింహారెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ ఐలయ్యయాదవ్, డైరెక్టర్ భూమిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు రవి, ఇస్తారి, విష్ణువర్ధన్‌రెడ్డి, హరి మోహన్‌రెడ్డి, నాగరాజుగుప్తా, భాస్కర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, హనుమాన్‌దాస్, బాబు, ఆనంద్‌గౌడ్, బాలు, మహేందర్, జహంగీర్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

రైతుల ఉసురు.. కాంగ్రెస్ ప్రభుత్వానికి తగులుతది

జవహర్‌నగర్: రైతుల ఉసురు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగులుతాదని జవహర్‌నగర్ బీఆర్ఎస్ నాయకులు అన్నారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రైతు రుణమాఫీ, సీఎం రేవంత్ రెడ్డి వక్రభాషను నిరసిస్తూ జవహర్‌నగర్ బీఆర్ఎస్ నాయకులు గురువారం ప్రధాన రహదారిపై నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ రుణమాఫీ చేస్తామని గొప్పలు చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి మాటలు నీటిమూటలుగా మిగిలాయన్నారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి వక్రభాషను నిరసిస్తూ తెలంగాణతల్లి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

ఈ కార్యక్రమంలో నాయకులు భాస్కర్, ప్రకాశ్, వెంకటేష్, భూమపౌలు, అహ్మద్‌పాషా, సోమయ్య, గణేష్, గున్న సంధ్య తదితరులు పాల్గొన్నారు.

మోసం చేసిన సీఎం రేవంత్ రాజీనామా చేయాలి

ఘట్‌కేసర్: రైతులకు రుణమాఫీ చేస్తామని ఇప్పటి వరకు అమలు చేయని సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని ఆయా గ్రామాల బీఆర్ఎస్ నాయకులు,రైతులు డిమాండ్ చేశారు.గురువారం ఘట్‌కేసర్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఘట్‌కేసర్ రైతు సేవా సహకార సంఘం వద్ద గురువారం ధర్నా నిర్వహించారు.కార్యక్రమంలో బోడుప్పల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు మంద సంజీవ రెడ్డి, పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రమేష్, ప్రధాన కార్యదర్శి కొండల్‌రెడ్డి, సొసైటీ డైరెక్టర్ లక్ష్మారెడ్డి,కౌన్సిలర్లు,మాజీ వార్డు సభ్యులు,నాయకులు రైతులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదంలో కాలిపోయిన దుకాణం

నేరేడ్‌మెట్, ఆగస్టు 22: నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో అగ్నిప్రమాదం జరిగింది. ఇన్‌స్పెక్టర్ సందీప్‌కుమార్ కథనం ప్రకారం.. 5వ అవెన్యూ బేకరి సమీపంలో ఏబీసీ షోవర్నషాపులో ఉదయం ఒక్కసారిగా మంటలు ఎగిసిపడ్డాయి. దీంతో స్థానికులు 100డయల్‌కు ఫోన్ చేశారు. వెంటనే నేరేడ్‌మెట్ పోలీసులు అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇచ్చారు.వారు సంఘటన స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారిస్తామని తెలిపారు.

ఈఎంఆర్ఐలో ఉద్యోగాలు

మేడ్చల్, ఆగస్టు 22 : ఈఎంఆర్ఐలో డ్రైవర్, ఈఎంటీ(ఎమర్జెన్సీ మెడికల్ టెక్నిషియన్) ఉద్యోగాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు ప్రోగ్రాం మేనేజర్ షేక్ జాన్‌షాహిద్ ఒక ప్రకటనలో తెలిపారు. డ్రైవర్ పోస్టులకు 10వ తరగతి పాసై, 23 నుంచి 35 ఏండ్ల లోపు ఉండాలని, ఎల్ ఎంవీ బ్యాడ్జ్ నంబరు కల్గి ఉండాలన్నారు. ఎంపికైన అభ్యర్థులు హైదరాబాద్, మేడ్చల్ జిల్లాలో పని చేయాల్సి ఉంటుందన్నారు. ఈఎంటీ పోస్టులకు ఎంపికైన అభ్యర్థులు ఎంఎల్‌టీ, డీఎంఎల్‌టీ, ఏఎన్ఎం, జీఎన్ఎం, బీఎస్సీ(బీజడ్సీ), బీఎస్సీ నర్సింగ్, ఫార్మసీ విద్యార్హత కల్గి, 30 ఏండ్లలోపు ఉండాలని తెలిపారు. ఇంటర్వ్యూలు ఉదయం 10నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు కింగ్ కోఠిలోని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో ఉన్న 108 రీజినల్ కార్యాలయంలో జరుగుతాయన్నారు. ఆసక్తిగ అభ్యర్థులు ఇంటర్వ్యూలు హాజరు కావాలని, ఇతర సమాచారం కోసం 9100799259, 9154248904 నెంబర్లలో సంప్రదించాలని ఆయన సూచించారు.

రాఘవేంద్రస్వామి ఆలయంలో ఆరాధనోత్సవాలు

మహా రథోత్సవంలో పాల్గొన్న ఎంపీ ఈటల రాజేందర్, కార్పొరేటర్ రాజ్యలక్ష్మి

మల్కాజిగిరి, ఆగస్టు 22: శ్రీ మంత్రాలయ రాఘవేంద్రస్వామి ఆలయ 353వ ఆరాధన మహోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం మల్కాజిగిరిలోని శ్రీమంత్రాలయ రాఘవేంద్రస్వామి మహా రథోత్సవం ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఈటల రాజేందర్, కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి, బాలచందర్ గౌడ్, ఓంప్రకాష్, సాయిసురేష్, శ్రీకాంత్ యాదవ్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

కీసర, ఆగస్టు 22: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఎంపీడీవో గ్యామా సూచించారుఉ. మండల పరిధి యాద్గార్‌పల్లిలో గురువారం అమ్మపేరుపై మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో యాద్గార్‌పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కొలిక్కి వచ్చిన ఆదర్శనగర్ డంపింగ్ సమస్య

కాలనీల ప్రతినిధులు, స్వచ్ఛ ఆటోవాలాలు, జీహెచ్ఎంసీ, రాంకీ ప్రతినిధులతో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సమావేశం..ఆమోదయోగ్యమైన పరిష్కారం

సమస్య పరిష్కారం అనంతరం స్వచ్ఛ ఆటోవాలాలు, కాలనీల ప్రతినిధులు, డీసీ ముకుంద రెడ్డి, శానిటేషన్ అధికారులు, రాంకీ ప్రతినిధులతో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కాప్రా, ఆగస్టు 22: కొన్ని రోజులుగా కొనసాగుతున్న ఆదర్శనగర్ చెత్త డంపింగ్ సమస్య గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరిష్కారమైంది. ఆదర్శనగర్‌లో చెత్త డంపింగ్ వల్ల దుర్వాసన వెలువడి స్థానికులు అనారోగ్యం బారిన పడ్తున్నారని, డంపింగ్‌ను అక్కడ నుంచి తరలించాలని స్థానికులు ఆందోళన నిర్వహించడం, స్వచ్ఛ ఆటోవాలాలు తమ చెత్త డంపింగ్ ప్రక్రియ నిలిపివేస్తే తామే కాకుండా కాలనీవాసులూ తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని వారు నిరసనకు దిగడంతో చెత్త తరలింపు ప్రక్రియ నిలిచిపోయి, జీహెచ్ఎంసీ అధికారులు, సంబంధిత ఇతర బాధ్యులు అయోమయానికి గురైన సంగతి తెల్సిందే. ఈ నేపథ్యంలో గురువారం ఏఎస్‌రావునగర్ ఎమ్మెల్యే క్యాంపుకార్యాలయంలో కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ముకుందరెడ్డి, శానిటేషన్ విభాగం ఎస్ఎండబ్లు డీఈఈ లావణ్య, ఎస్ఎస్ సుదర్శన్, పరిసర కాలనీల ప్రతినిధులు, రాంకీ సంస్థ ప్రతినిధులు, స్థానిక నాయకులు, స్వచ్ఛఆటోవాలాలతో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వాస్తవ పరిస్థితులపై సమగ్రంగా చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆదర్శనగర్ డంపింగ్‌యార్డుకు ఆటోల ద్వారా వచ్చి చేరిన చెత్తను ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఎప్పటికప్పుడు తరలించాలని, దీనిపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని, ఇక్కడి మెకానిజాన్ని ఆధునీకరించాలని, సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని రాంకీ ప్రతినిధులకు స్పష్టం చేశారు. ఇతర ప్రాంతాలకు చెందిన చెత్త టిప్పర్‌లు కాకుండా కాప్రాసర్కిల్‌కు చెందిన చెత్త ఆటోలను మాత్రమే డంపింగ్‌కు అనుమతించాలని, చెత్త టిప్పర్లు ప్రధానరోడ్లపై నిలుపకుండా క్రమశిక్షణతో చెత్తను డంప్ చేసి వెంటనే వెళ్లిపోవాలని, డంపింగ్ వద్ద నీటిపైపుల లీకేజీల వల్ల నీరు నిలువ ఉండకుండా జలమండలి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. డంపింగ్ ప్రాంతం నుంచి చెత్తను తరలించే భారీ వాహనాల సంఖ్యను పెంచాలని, ఎలాంటి సమస్యలు తలెత్తకుండా నిరంతర పర్యవేక్షణ ఉండాలని, వారంరోజుల వ్యవధిలో సమూలంగా మార్పులు జరుగాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రామారావు, చర్లపల్లి కాలనీల సమాఖ్య సీసీఎస్ ప్రతినిధి పద్మారెడ్డి, స్వచ్ఛ ఆటో వాలాల ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, స్థానిక కాలనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎలక్ట్రానిక్స్‌తో ఉజ్వల భవిష్యత్

వర్క్‌షాప్‌ను ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్ దేవదాస్, అధ్యాపకులు

మేడ్చల్, ఆగస్టు 22: ఎలక్ట్రానిక్స్‌తో ఉజ్వల భవిష్యత్‌ను సొంతం చేసుకోవచ్చని టెక్నాట్రాన్ కంపెనీ డైరెక్టర్ వికాస్ రెడ్డి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కండ్లకోయలోని సీఎంఆర్ కళాశాల ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 'ఇంటర్నెట్ ఆఫ్ రోబోటిక్ థింగ్స్' అనే అంశంపై నిర్వస్తున్న మూడు రోజుల వర్క్‌షాప్ గురువారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రానిక్స్ అంటే ఒక సబ్జెక్టు కాదని, అన్ని శాఖలకు సంబంధించిందన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ దేవదాస్, ఈసీఈ హెడ్ రవీంద్రబాబు, కో ఆర్డినేటర్ డాక్టర్ నాగరాజు నాయక్, సీఈవో అభినవ్ రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఐలా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ డాక్టర్ ఎన్.ఆర్ శ్రీనివాస్

ఉప్పల్,ఆగస్టు22: మల్లాపూర్ ఐలా నూతన కార్యవర్గం 18వ వార్షిక సర్వసభ్య సమావేశం అనంతరం నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా టీజీఐఐసీ కమిషనర్ ప్రభాకర్ హాజరైయ్యారు. నూతన కార్యవర్గ చైర్మన్‌గా డాక్టర్. ఎన్ఆర్. శ్రీనివాస్, వైస్ చైర్మన్ జేపీ హుసెన య్య, కార్యదర్శి పి.బి. భూషణ్‌రావు, జా యింట్ సెక్రటరీ ఎల్.వి.ఆర్ శాస్త్రి, కోశాధికారి పి. సంజీవ్‌కుమార్, ఎంసి.మెంబర్లు కిషన్‌చంద్ర, లక్ష్మణ్‌సూరి, రామకృష్ణరాజు, ప్రదీ ప్ మిట్టల్, పి.ఎస్ఎస్. నాయుడు, కె. సోమశేఖర్‌రెడ్డి, సి. రవి చంద్రమౌళి, దుర్గప్రసాద్ బన్సాల్,మహేందర్‌రెడ్డి, కరణ్‌రెడ్డిని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన పూర్వకార్యవర్గ సభ్యులను పారిశ్రామికవేత్తలు సన్మానించారు.కార్యక్రమంలో మహేందర్‌రెడ్డి, కామేశ్వర్‌రావు,షిరీష్, నాచారం, ఉప్పల్ మౌలాలి, చర్లపల్లి పారిశ్రామికవేత్తలు ఉన్నారు.

పాఠశాలకు చేయూతనందించడం అభినందనీయం

కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించిన డీఈవో విజయకుమారి

మేడ్చల్ రూరల్, ఆగస్టు 22: పేద విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పఠశాలలకు చేయూతనందించి విద్యార్థుల అభ్యున్నతికి సహకరించడం అభినందనీయమని మేడ్చల్ జిల్లా విద్యాధికారి విజయ కుమారి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్, భారతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లైబ్రరీ, సమర్తన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సమకూర్చిన ఆర్వో వాటర్ ఫిల్టర్‌ను డీఈవో గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థల సహకారంతో పాఠశాలలో సమకూర్చిన సౌకర్యాలను విద్యార్థులకు ఉపయోగపడేలా ఉపాధ్యాయులు సద్వినియోగ పర్చాలని సూచించారు. విద్యార్థులు కష్టపడి చదువుకుని జీవితంలో ఉన్నతంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భారతి ఫౌండేషన్ కో ఆర్డినేటర్ సతీష్, రోటరీ క్లబ్ కంప్యూటర్ బోధకురాలు హరిక, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

శామీర్‌పేట, ఆగస్టు 22: ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. శామీర్‌పేటకు చెందిన భిక్షపతి వైద్య చికిత్స కోసం ఆర్థిక సాయంగా సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా ఆయనకు మంజూరైన రూ.60 వేల చెక్కును గురువారం ఎమ్మెల్యే వారికి అందజేశారు.

పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడిగా మధుసూదన్ రెడ్డి

మేడ్చల్, ఆగస్టు 22 : పీఆర్‌టీయూ టీఎస్ మండల శాఖ అధ్యక్షుడిగా మధుసూదన్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం మేడ్చల్ నూతన కార్యవర్గ ఎన్నిక సమావేశం మేడ్చల్‌లో జరిగింది. అధ్యక్షుడిగా మధుసూదన్ రెడ్డి ఎన్నికకాగా ప్రధాన కార్యదర్శిగా గుర్రం రజిత, అసోసియేట్ అధ్యక్షుడిగా తవిటి నాయుడు, ఉపాధ్యక్షుడిగా హరీశ్, మహిళా కార్యదర్శిగా వెంకటరత్నం, మహిళా ఉపాధ్యక్షురాలిగా లతాశ్రీ, కార్యదర్శులుగా జగదీశ్, హరీశ్‌లను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు రామేశ్వర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఆనంద్ రెడ్డి, జీహెచ్ఎంలు శంకరయ్య, మంజుల, శ్రీనివాస్, వేణుమాధవ్, మాణిక్యాలరావు, రాజయ్య, వినయశ్రీ, వివిధ మండలాల అధ్యక్షులు కృష్ణ, మహేశ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

రాఘవేంద్రస్వామి ఆలయంలో ఎంపీ పూజలు

రామంతాపూర్,ఆగస్టు 22 : రామంతాపూర్ గోఖలేనగర్‌లోని రాఘవేంద్రస్వామి ఆరాధనోత్సవాలలో గురువారం ఎంపీ ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే భేతిసుభాష్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్ కక్కిరేణి చేతన, నాయకులు గడ్డం సాయికిరణ్, తిండేరు హనుమంతా రావు,కొత్తపల్లి రమేశ్,ఎల్లాచారి తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజల్లో ఎంపీ ఈటల రాజేందర్

యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా అర్జున్

మేడ్చల్, ఆగస్టు 22 : యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా మేడ్చల్‌కు చెందిన రాగం అర్జున్‌కు ఎన్నికయ్యారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఎంపికైన సందర్భంగా గురువారం అర్జున్ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అర్జున్‌ను మాట్లాడుతూ గ్రామీణ స్థాయి నుంచి వచ్చిన తనకు రాష్ట్ర కార్యవర్గంలో చోటు కల్పించడం సంతోషంగా ఉందన్నారు.

ఉప్పల్ భగాయత్‌లో ఓపెన్ జిమ్ ఏర్పాటుకు కృషి

ఉప్పల్ భగాయత్‌లో వాకర్స్ సమస్యలు వింటున్న కార్పొరేటర్ రజితా పరమేశ్వర్‌రెడ్డి

రామంతాపూర్,ఆగస్టు 22: ఉప్పల్ భగాయత్‌లో వాకర్స్ కోసం ఓపెన్ జిమ్ ఏర్పాటుకు తాను కృషి చేస్తానని కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి స్పష్టం చేశారు. గురువారం ఉప్పల్ బగాయత్‌లో పర్యటించారు. సమస్యలు తెలుసుకున్నారు. వాకర్స్ పలు సమస్యలను పరమేశ్వర్‌రెడ్డి దృష్టికి తెచ్చారు. సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈఈ నాగేందర్,నాయకులు అశోక్ కుమార్ గౌడ్,బుచ్చిరెడ్డి, రంగారెడ్డి, పాండు, సంతోష్,వెంకట్‌రెడ్డి,దేవిరెడ్డి,విద్యాసాగర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి,నర్సింహారెడ్డి, వెంకన్నగౌడ్,శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఘనంగా రాఘవేంద్ర స్వామి ఆరాధనోత్సవాలు

రామంతాపూర్‌లోని గోఖలేనగర్‌లో శ్రీరాఘవేంద్రస్వామి 353 వ ఆరాధనోత్సవాల్లో భాగంగా ఉదయం స్వామికి అభిషేకం అర్చన భజన తీర్థప్రసాద వితరణ జరిగాయి. ఉప్పల్ కాంగ్రెస్ ఇన్‌చార్జీ మందమూల పరమేశ్వర్‌రెడ్డి, కార్పొరేటర్ రజిత పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మఠం మేనేజర్ ఎంన్ రమేశ్,బండి వినయ్, నాయకులు వల్లపు శ్రీకాంత్,నామ్ రాజిరెడ్డి,ఉపేందర్‌రెడ్డిగురురాజ,గరిక సుధాకర్,రఘు,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ సభ్యత్వ నమోదును జయప్రదం చేయాలి

మాట్లాడుతున్న మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు జయసింహారెడ్డి.

శామీర్‌పేట,ఆగస్టు22: టీఎస్‌యూటీఎఫ్ సభ్యత్వ నమోదును జయప్రదం చేయాలని మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు జయసింహారెడ్డి కోరారు. గురువారం తూంకుంట మున్సిపాలిటీలోని ప్రభుత్వ పాఠశాలలో టీఎస్‌యూటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షుడు తిరుమలేశ్, మండల ప్రధాన కార్యదర్శి కుమార్, జిల్లా కార్యదర్శులు దేవి జానాయక్, శ్రీనివాస్, తిరుమల ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పద్మశాలీల సంక్షేమానికి కృషి

రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షుడు రాజ్‌కుమార్‌ను సన్మానిస్తున్న నాయకులు

మల్కాజిగిరి, ఆగస్టు 22: రాష్ట్రంలో పద్మశాలీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తాననిరాష్ట్ర పద్మశాలి సంఘం నూతన అధ్యక్షుడు వల్ల కాటి రాజ్‌కుమార్ అన్నారు. గురువారం మౌలాలి హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన పద్మశాలి సంఘం అధ్యక్ష కార్యదర్శులు గోపాల్, శ్రీహరి ఆధ్వర్యంలో ప్రతినిధు లు టీఆర్‌పీఎస్ నూతన అధ్యక్షులు రాజ్‌కుమార్‌ను ఆయన నివాసంలో కలిసి శాలువా, పుష్పగుచ్ఛంతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధు లు శ్రీపతి, బేతిపాండు, చంద్రమోహన్, విజయకుమార్, సతీష్, సూర్యప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

జాగృతి కో ఆపరేటివ్ బ్యాంకు అభివృద్ధికి కృషి చేస్తా

జాగృతి బ్యాంకు డైరెక్టర్లతో చైర్మన్ ఎన్. హరికృష్ణ

నేరేడ్‌మెట్, ఆగస్టు 22:జాగృతి కో ఆపరేటివ్ అర్బన్‌బ్యాంకు సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానని చైర్మన్ రిటైర్డ్ వింగ్ కమాండర్ ఎన్.హరి కృష్ణ అన్నారు. 25వ సంవత్సరంలో అడుగుపెట్టిన సందర్భంగా 24వ వార్షిక సర్వసభ్య సమావేశాన్ని గురువారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఖాతాదారుల శ్రేయస్సేలక్ష్యంగా పాలక వర్గం ముందుకుసాగుతుందన్నారు.బ్యాంకు రాష్ట్ర వ్యాప్తంగా మంచి గుర్తింపును సాధించిందని 2023-2024 సంవత్సరానికి బ్యాంకు పనితీరును దృష్టిలో ఉంచుకొని 12.5 శాతం డివిడెంట్‌ను ప్రకటించామని చెప్పారు.అనంతరం తోటి డైరెక్టర్లకు, ఉద్యోగులకు,ఖాతాదారులకుకృతజ్ఞతలుతెలిపారు.

ఎమ్మెల్సీ కోదండరామ్‌కు టీయూటీఎఫ